నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం | 09 ఫిబ్రవరి 2025 | పేజీలు 8

నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి..

## మేమెంత చేసినా తక్కువే !




ప్రతి ఇంట్లో ఆత్మీయత.. ఆప్యాయత చూపించారు

కోటంరెడ్డి గిరిధర రెడ్డి

ముచ్చటగా మూడోసారి నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి భారీ మెజార్టీ ఇచ్చిన రూరల్ ప్రజలకు రుణపడి ఉంటామని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధరరెడ్డి అన్నారు. 2లో

రంగనాథస్వామి దేవస్థానంలో

## భీష్మ ఏకాదశి వేడుక




**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** రంగనాయకులపేటలోని శ్రీ తల్పగిరి రంగనాథస్వామి వారి దేవస్థానంలో శనివారం భీష్మ ఏకాదశి సందర్భంగా ఉదయం తిరుమంజనం జరిగింది. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ రంగనాథస్వామి వారికి గరుడ సేవ, పేట ఉత్సవం జరిపారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా స్వర్గీయ తంగిరాల వెంకట సుబ్బయ్య వారసులు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ఈఓ ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, దేవస్థాన చైర్మెన్ మంచికంటి శ్రీనివాసులు, సిబ్బంది, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు. భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందించారు.



అరాచక పాలన అంతం

## అభివృద్ధి ప్రారంభం..

**కోవూరు, మేజర్‌న్యూస్ :**



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి వైపు పయనిస్తుందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు కోవూరు మండలం పాటూరు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి స్థానిక టీడీపీ కూటమి నాయకుల ఘన స్వాగతం పలికారు. ముందుగా యామాలమ్మ ఆలయానికి వెళ్లి పూజలు చేసిన అనంతరం.. ఆమె 8 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన రెండు సీసీ రోడ్ల ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం 23 లక్షల, 94 వేలు వెచ్చించి నిర్మించిన రైతు సేవా కేంద్రం, 20 లక్షల 50 వేల రూపాయలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ప్రారంభోత్సవాలతో పాటు రూ.12 లక్షలతో మరో సీసీ రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి రాకను పురస్కరించుకొని పాటూరులో ఏర్పాటు చేసిన బహిరంగ సభ విజయోత్సవ సభను తలపించింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. కోవూరు నియోజకవర్గ పరిధిలో చేపల మేతగా వినియోగించేందుకు చికెన్ వేస్ట్ తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేయాలని అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులకు దిశా నిర్దేశం చేశారు.

గత ప్రభుత్వ హయాంలో -మిగతా 2లో

- పాటూరులో 65 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం
- ఎంపీ వేమిరెడ్డి చొరవతో 76 లక్షల 32 వేల ఆర్థిక ప్యాకేజీతో మిని చేనేత క్లస్టర్ సాధించాం
- ప్రజాధనం దుర్వినియోగాన్ని సహించను
- చికెన్ వేస్ట్ లారీ కనపడితే సీజ్ చేయండి
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి




ఢిల్లీలో 27 ఏళ్ల తర్వాత

## బీజేపీ విజయం



### నెల్లూరులో బీజేపీ నాయకుల హర్షం



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో ఘన విజయం సాధించడంతో నెల్లూరు జిల్లా బీజేపీ కార్యాలయంలో స్వీట్లు పంచి, టపాకాయలు కాల్చి విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి ఆంజనేయ రెడ్డి మాట్లాడుతూ.. ఢిల్లీ ప్రజలు కేజ్రీవాల్ ప్రభుత్వ అవినీతికి గట్టి బుద్ధి చెప్పారని, మోడీ నాయకత్వాన్ని కోరుకుంటూ స్పష్టమైన తీర్పు -మిగతా 2లో



కూటమి ప్రభుత్వ విద్యా విధానాలపై..


## ఎమ్మెల్సీ పర్వతరెడ్డి ఫైర్ !

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

కూటమి ప్రభుత్వం విద్యా విధానాలపై.. అమలు చేస్తున్న చర్యలపై నెల్లూరు సిటీ వైసీపీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మండిపడ్డారు. శనివారం నెల్లూరు రాంజీనగర్‌లోని నెల్లూరు నగర నియోజకవర్గ వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఐదేళ్ల కాలంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థలో నూతన సంస్కరణలను ప్రవేశపెట్టి ప్రభుత్వ పాఠశాలల -మిగతా 2లో

# శత్రువులతో శభాష్.. అనిపించుకున్న గొప్ప వ్యక్తి జాకీర్ హుస్సేన్

**నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి**



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** మహాత్మాగాంధీ ఇచ్చిన పిలుపుతో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని.. దేశానికి ఉప రాష్ట్రపతిగా సేవలందించిన మహనీయులు జాకీర్ హుస్సేన్ అని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. వెంకటేశ్వరపురంలోని జాకీర్ హుస్సేన్ విగ్రహానికి డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజతో కలిసి పూలమాలలు వేసిన అనంతరం.. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. బ్రిటిష్ వారితో పోరాటానికి, మహాత్మా గాంధీతో చేతులు కలిపారని గుర్తు చేశారు. భారత దేశంలో విద్యాభ్యుదయానికి శ్రమించారని కొనియాడారు. తన రాజకీయ ప్రత్యర్థి అయిన మహమ్మద్ అలీ జిన్నాచేత కూడా శభాష్ అనిపించుకున్నారని, అలాంటి మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం అందరి బాధ్యత అని కోటంరెడ్డి అన్నారు. ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా సేవలందించి.. కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డుతో సత్కరించిందని వెల్లడించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి జహీర్, నెల్లూరు నగర కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యులు జమీర్, నగర మైనార్టీ అధ్యక్షుడు ఇక్బాల్, 53వ డివిజన్ ఇంఛార్జి సుధీర్, 53 డివిజన్ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, 54 డివిజన్ అధ్యక్షులు షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో 27 ఏళ్ల తర్వాత బీజేపీ విజయం

*(మొదటి పేజీ తరువాయి)*

ఇచ్చారని చెప్పారు. కేజ్రీవాల్ పాలనలో విఫలమైన పలు సమస్యలు, ముఖ్యంగా పొల్యూషన్ సమస్య, ప్రజల ఆగ్రహానికి కారణమయ్యాయని పేర్కొన్నారు. రాష్ట్ర సెల్స్ ఇన్‌చార్జ్ పి.సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఢిల్లీ ప్రజలు అవినీతికి గట్టి సమాధానం ఇచ్చి, అభివృద్ధిని పట్టం పట్టే దిశగా బీజేపీకి భారీ మద్దతు ఇచ్చారని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఎక్కడ అభివృద్ధి ఉంటదో, అక్కడ ప్రజలు మద్దతిస్తారని చెప్పినట్లుగానే ఎన్డీఏ పాలనలోకి ఢిల్లీ చేరిందని తెలిపారు. భారతదేశ రాజధాని ఢిల్లీ, మోడీ నేతృత్వంలో మరింత అభివృద్ధి చెంది, ప్రపంచంలోనే ఓ ప్రగతి శీల రాజధానిగా మారుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా తెలుగు ప్రజలు కూడా ఎన్డీఏ వైపు మొగ్గు చూపి, బీజేపీ విజయానికి సహకరించారని తెలిపారు. తెలంగాణలో కూడా ఎన్డీఏ బలం పెరుగుతోందని, దేశవ్యాప్తంగా మహారాష్ట్ర, హర్యానా, ఢిల్లీ వంటి ప్రాంతాల్లో బీజేపీ విజయపరంపర కొనసాగుతోందని తెలిపారు. అవినీతి పాలనకు, కుటుంబ రాజకీయాలకు ప్రజలు వ్యతిరేకంగా తీర్పు ఇవ్వడం దేశ ప్రజల స్ఫూర్తిదాయక నిర్ణయమని అభిప్రాయపడ్డారు. 'కేజ్రీవాల్ అవినీతిని ప్రజలు ఖండించారు. దేశవ్యాప్తంగా మోడీ 3.0 గెలుపు ఖాయం.. ప్రజల ఆశీర్వాదంతో బీజేపీ అన్ని రాష్ట్రాల్లోనూ విజయతీరాలకు చేరుకుంటోంది' అని పి.సురేందర్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దం విజయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు నరసింహానాయుడు, ఎన్నీ పెంచలయ్య, జిల్లా కార్యదర్శులు పరుశురాం చిలకా ప్రవీణ్ కుమార్, సుధాకర్ రెడ్డి, కుప్పా ప్రసన్న, మండల అధ్యక్షులు మింగ కిరణ్ మదన్, సుధీర్, గుంజి శ్రీనివాసులు, ఓబీసీ మోర్చా జోనల్ ఇంచార్జ్ ముక్కు రాధాకృష్ణ గౌడ్, హర్షవర్ధన్, రాములు, గంటా విజయశ్రీ, సత్యనారాయణ, లెక్కల రాజశేఖర్ రెడ్డి, ముని సురేష్, చిలకపాడు శ్రీనివాసులు, సుబ్బారావు, కిరణ్, నారాయణ, అవినాష్ నాయుడు, రాధాకృష్ణారెడ్డి, ప్రదీప్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ విద్యా విధానాలపై ఎమ్మెల్సీ పర్వతరెడ్డి ఫైర్

*(మొదటి పేజీ తరువాయి)*

రూపురేఖలు మార్చి విప్లవాత్మకమైన మార్పులకు నాంది పలికారన్న విషయం ప్రజలందరికీ తెలిసని, దీన్ని ప్రజలు ఎవరు కాదనలేరన్నది అక్షర సత్యం అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థలో అన్నింటిని రద్దు చేసుకుంటూ పోతూ విద్యార్థులనే కాదు ఉపాధ్యాయులను కూడా ఇబ్బందులు గురి చేస్తుందని ఆరోపించారు. గత ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు 117 జీవో తీసుకువస్తే.. దానిపై టీడీపీ నేతలు లేనిపోని అసత్య ఆరోపణలు చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 117 జీవో రద్దు చేస్తామని చెప్పి ఉపాధ్యాయులకు హామీ ఇచ్చి.. నేడు రద్దు చేస్తున్నట్లు నటించి మోడల్ స్కూల్ కాన్సెప్టును చంద్రబాబు నాయుడు ప్రవేశపెడుతున్నారన్నారు. 117 జీఓను రద్దు చేసినవారు పాత విధానంలో పాఠశాలలను కొనసాగించకుండా.. ఇలా మోడల్ స్కూల్ కాన్సెప్ట్ తీసుకొచ్చి ఉపాధ్యాయులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. 117 జీవో ద్వారా కేవలం 4 వేల ప్రైమరీ స్కూల్స్ మాత్రమే హైస్కూల్స్‌లో విలీనం అవుతుంటే.. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన మోడల్ స్కూల్స్ కాన్సెప్ట్ విధానం ద్వారా 22 వేల ప్రైమరీ స్కూల్స్ మోడల్ ప్రైమరీ స్కూల్స్‌లో విలీనం అయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇది సరికాదని, దీన్ని ప్రజలు ఎవరు అంగీకరించరన్న విషయం కూటమి ప్రభుత్వం అర్థం చేసుకోవాలన్నారు. ఈ తరహా విధానం అటు ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేయడంతో పాటు, ఇటు విద్యార్థుల చదువులకు ఉన్న అవకాశాలను కూడా తగ్గించడమేనన్నారు. అసలు ఈ రాష్ట్రంలో పూర్తిగా యూపీ స్కూల్స్‌ని మూసివేయాలనే విధంగా చంద్రబాబు ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. యూపీ స్కూల్స్‌లో 6, 7 తరగతులు చదువుతున్న పిల్లలు.. 30 మంది కంటే తక్కువగా ఉంటే ఆ స్కూల్స్‌కు యూపీ స్కూల్స్ హోదా తీసివేసి, వాటిని ప్రైమరీ స్కూల్స్‌గా మార్చేస్తామని ప్రభుత్వం చెబుతుందని, ఇంతకంటే దుర్మార్గం ఇంకోటి ఉంటుందా ! అన్నారు. దీంతో పేద విద్యార్థులు సుదూర ప్రాంతాల్లో ఉన్న హైస్కూల్‌కి వెళ్లే పరిస్థితి ఉండదని, దీంతో వారు చదువుకు దూరం అవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం పూర్తిగా హైస్కూల్ ప్లస్ విధానాన్ని రద్దు చేసి విద్యార్థులను ఇంటర్ చదువులను దూరం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి పదవ తరగతి ఉత్తీర్ణులైన వారు ఆ పాఠశాలలోనే ఇంటర్ చదువుకునే విధంగా 290 హైస్కూల్ ప్లస్ పాఠశాలలను తీసుకువచ్చి, ఆయా పాఠశాలల్లో పని చేస్తున్న స్కూల్ అసిస్టెంట్లకు పీజీటీలుగా ప్రమోషన్లు కల్పించి, మరో 210 హైస్కూల్ ప్లస్‌లను తీసుకువస్తూ.. మెరుగైన విద్యా విధానానికి నాంది పలికారని తెలిపారు. ఈ హైస్కూల్ ప్లస్ పాఠశాలలకు.. కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయులను కేటాయించకుండా, అక్కడ క్వాలిటీ విద్య లేదనే భావనతో పూర్తిగా 500 హైస్కూల్ ప్లస్ పాఠశాలలను రద్దు చేసిందంటే విద్యా వ్యవస్థను ఏవిధంగా భ్రష్టు పట్టిస్తుందో ఇట్టే అర్థం అవుతుందన్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన ఎంఈఓ-2, విధానాన్ని రద్దు చేయడం దురదృష్టకరమన్నారు. గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో 70 శాతం మంది కాంట్రాక్ట్ లెక్చరర్లు ఉంటే, అందర్నీ పర్మినెంట్ చేసే ఆలోచనతో జగన్మోహన్ రెడ్డి జీవో తీసుకొస్తే.. ఆ జీవో కూడా రద్దు చేసి వారందరూ అదే వ్యవస్థలో కొనసాగే పరిస్థితి తీసుకొచ్చి వారి ఆశలను వమ్ము చేశారని దుయ్యబట్టారు. గత ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాడు-నేడు విధానం ద్వారా పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మార్చి ఆర్వో మంచినీటి సిస్టం, పరిశుభ్రమైన వాష్ రూమ్స్, ఐఎఫ్‌బీ ప్యానల్ బోర్డ్స్, బైజుస్, ఇంగ్లీష్ మీడియం విద్య, టోఫెల్ శిక్షణ, ఐబి సిలబస్, సీబీఎస్ఈ సిస్టం తీసుకొస్తే, వాటన్నింటిని రద్దు చేసి ఈరోజు విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. అమ్మ ఒడి రద్దు, విదేశీ విద్యాదీవెన రద్దు, పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ రద్దు. ఇలా అన్ని రద్దు చేసుకుంటూ పోయి ఏం సాధిస్తారని ప్రశ్నించారు. ఇలా చేస్తే ప్రజాగ్రహం తప్పదని, ప్రజాక్షేత్రంలో ప్రజలు గుణపాఠం చెప్పే రోజు దగ్గర్లోనే ఉందని హెచ్చరించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం బుద్ధి మార్చుకొని విద్యా వ్యవస్థలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

### నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి..

# మేమెంత చేసినా తక్కువే !

**ప్రతి ఇంట్లో ఆత్మీయత.. ఆప్యాయత చూపించారు : కోటంరెడ్డి గిరిధర రెడ్డి**



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో 28వ రోజు దొంతాలి గ్రామంలో గడపగడపకు కార్యక్రమంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం దొంతాలి గ్రామ ప్రజలు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డికి బ్రహ్మరథం పట్టారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతోపాటు, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ.. ప్రతి ఇంటికి వెళ్లి స్థానిక ప్రజలను పలకరించి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించగలిగే సమస్యలను అక్కడికక్కడే పరిష్కారం చేస్తూ.. ముందుకు సాగారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తే ప్రజల వాస్తవిక సమస్యలు తెలుస్తాయని, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్ఫూర్తితో గడపగడపకు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు. ముచ్చటగా మూడోసారి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి భారీ మెజార్టీ ఇచ్చిన రూరల్ ప్రజలకు రుణపడి ఉంటామని తెలియజేశారు. కార్యక్రమంలో టీడీపీ మండలస్థాయి నాయకులు, దొంతాలి గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అరాచక పాలన అంతం.. అభివృద్ధి ప్రారంభం

*(మొదటి పేజీ తరువాయి)*

15వ ఆర్థిక సంఘ నిధులు పక్కదారి పట్టాయంటూ.. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పైసా ప్రజావసరాల వినియోగించాలని కోరారు. గ్రామాలలో శానిటేషన్‌పై దృష్టి సారించాలని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకై కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి పరిపాలనా దక్షత కారణంగా అప్పుల ఊబిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెడుతోందని చంద్రబాబు నాయుడును ప్రశంసించారు. స్థానిక నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తామని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చొరవతో 76 లక్షల 32 వేల ఆర్థిక ప్యాకేజీతో మిని చేనేత క్లస్టర్ సాధించిన విషయాన్ని గుర్తు చేశారు, గుమ్మళ్ళదిబ్బ పాటూరు గ్రామాలలోని నేతన్నలకు చేనేత మిని క్లస్టర్ ద్వారా ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, ఎంపీడీఓ శ్రీహరి రెడ్డి, తహసీల్దారు నిర్మలానంద బాబా, కోవూరు ఎంపీపీ తుమ్మల పార్వతి, ఎంపీటీసీ నాగరాజు, నీటి సంఘం అధ్యక్షులు ఆదాల శివారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, స్మాజీ ఎంపీపీ యాకసిరి వెంకటరమణమ్మ, వేగూరు, సర్పంచ్ అమరావతి, మైనారిటీ నాయకులు జమీర్, జహంగీర్, టీడీపీ సీనియర్ నాయకులు రవీందర్‌రెడ్డి, గాదిరాజు అశోక్ పాల్గొన్నారు.

### కస్తూర్బా కళాక్షేత్రంలో

# క్యాట్ స్టూడెంట్స్ కన్వెన్షన్




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఇండియా (ఐసిఎంఏఐ) కమిటీ, అకౌంటింగ్ టెక్నీషియన్ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని శ్రీ వెంకటేశ్వర కస్తూర్బా కళాక్షేత్రంలో నెల్లూరు చాప్టర్‌తో కలిసి సిఏటి స్టూడెంట్స్ కన్వెన్షన్ – 2025వ సంవత్సరం సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఇండియా చైర్మన్ రాజేంద్రసింగ్ భట్టి, సీఎంఏ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఇండియా, కౌన్సిలింగ్ మెంబర్స్ సురేష్ గున్‌జాలి, చిత్రంజన్ చోటో పోద్రాయ, కేసీహెచ్ ఏవీఎస్ఎన్ మూర్తి, ఎస్ఐఆర్‌సి వైస్ చైర్మన్ శ్రీనివాసరావు, నెల్లూరు చాప్టర్ చైర్మన్ రాకేష్ మాధవ, ఎస్ఐఆర్‌సి చైర్మన్ విశ్వదాత బాత్‌లు పాల్గొని.. విద్యార్థిని, విద్యార్థులకు పలు సూచనలు సలహాలు అందజేశారు.

# మానవత్వం చాటుకున్న డీఎస్పీ సింధు ప్రియ

**హర్షం వ్యక్తం చేసిన నగర ప్రజలు**



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** ఆపదలో ఉన్న కుటుంబానికి ధనవంతు సాయం చేసి మానవత్వం చాటుకున్నారు నగర డీఎస్పీ సింధు ప్రియ. ఫలితంగా నెల్లూరు నగర ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరుకు చెందిన ఓ కుటుంబం తిరుపతి నుంచి సొంత ఊరుకు వెళుతూ కుటుంబంలో ఉన్న గర్భవతి అత్యవసర వైద్యం కోసం నెల్లూరులో ఆగింది. ప్రయాణంలో ఉన్న కుటుంబ సభ్యుల వద్ద ఖర్చులకు నగదు లేకపోవడంతో ఈ విషయం ఫోన్ ద్వారా నగర డీఎస్పీ సింధు ప్రియ దృష్టికి తీసుకువచ్చారు. సకాలంలో స్పందించిన ఆమె సంతపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది పంపి వారికి కావాల్సిన భోజనం, ట్రైన్ టికెట్లు, ఖర్చులకు నగదును ఏర్పాటు చేశారు. సంతపేట పోలీసులు ఆ కుటుంబాన్ని ఓ రైల్లో వారి సొంత ఊరికి పంపించారు.

# దేశ రాజధానిలో కమల వికాసం

- **ఆప్‌ను తిరస్కరించిన ప్రజలు, భాజపాకు ఘన విజయం**
- **బిజేపీ జిల్లా కార్యదర్శి చిలక ప్రవీణ్ కుమార్**



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** దేశ రాజధాని ఢిల్లీలో ప్రజలు మార్పును కోరుకున్నారనీ ఆప్ పార్టీని కాదని భాజపాకు విశ్వాసంతో ఓటు వేశారనీ బీజేపీ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం వెలువడిన ఎన్నికల ఫలితాలు, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నదని స్పష్టంగా నిరూపించాయని, అధికార పార్టీ వైఫల్యాలు, మోసపూరిత హామీలు, పాలనా దౌర్భాగ్యం నేపథ్యంలో, ఢిల్లీ ప్రజలు భాజపా నాయకత్వాన్ని గట్టిగా బలపరిచారన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని, ఆప్ పార్టీ ప్రజలను మభ్యపెట్టే రాజకీయాలు చేస్తోంది, కానీ భాజపా మాత్రం అభివృద్ధి, పారదర్శక పాలన, జాతి ప్రగతికి కట్టుబడి ఉంది అని స్పష్టం చేశారు. ఢిల్లీ ప్రజలు భాజపాకు పట్టం కట్టడం భారత రాజకీయాల్లో గణనీయమైన మలుపు. ఈ విజయం ప్రజల ఆశయాల విజయంగా నిలుస్తుంది. భాజపా పాలన అంటే అభివృద్ధి, శుభపాలన, ప్రజా సంక్షేమం.. అందుకే దేశవ్యాప్తంగా ప్రజలు మోదీ నాయకత్వాన్ని నమ్ముతున్నారు అని ప్రవీణ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ గెలుపుతో ఢిల్లీలో కొత్త రాజకీయ పోరును భాజపా సృష్టించిందని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఢిల్లీ ప్రజానీకానికి భాజపా తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# వెటర్నరీ వైద్య విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి

**- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** ఎంబీబీ ఎస్, బీడీఎస్, ఆయుష్ వైద్య విద్యార్థులకు అందజేస్తున్న మాదిరిగా తమకూ స్టయి ఫండ్ ఇచ్చేలా కృషిచేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవితను ఏపీ వెటర్నరీ స్టూడెంట్స్, గ్రాడ్యు యెట్స్ అసోసి యేషన్ ప్రతినిధులు కోరారు. శనివారం బీసీ సంక్షేమ పథకాల అమలు తీరు తెన్నులపై సమీక్షించడానికి వచ్చిన మంత్రి సవితను నగరంలోని పద్మావతి గెస్ట్ హౌస్‌లో వెటర్నరీ వైద్య విద్యార్థులు కలిసి వినతి పత్రమందజేశారు. ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయూష్ వైద్య విద్యా ర్థులకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఎత్తున స్టయి ఫండ్ పెంచి ఇస్తోందన్నారు. వారి మాదిరిగానే తమకూ స్టయిఫండ్ వచ్చేలా కృషి చేయాలని, ఈ విషయం సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసు కెళ్లాలని వారు మంత్రిని కోరారు. అనంత రం పలు సమస్యల పరిష్కరించాలని కోరుతూ మం త్రికి వినతి పత్రమందజేశారు. రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధిలో తమ పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. దీనిపై మంత్రి సవిత స్పంది స్తూ, వెటర్నరీ వైద్య విద్యార్థుల సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో ఏపీ వెటర్నరీ స్టూడెంట్స్, గ్రాడ్యుయెట్స్ అసోసియేషన్ ప్రతినిధులు పి.నష్వర్ ఖాన్, కేవీ ధర్మతేజ, ఎం.గుణ కౌశిక్, లోకేశ్ సాయి, రమేశ్, జితేంద్రనాయుడు పాల్గొన్నారు.

## గోయాజ్ వెండి ఆభరణాల స్టోర్‌ను ప్రారంభించిన

# సినీనటి మీనాక్షి చౌదరి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలోని వివి మహల్ రోడ్ నందు శనివారం వెండి ఆభరణాల స్టోర్ ను సినీనటి మీనాక్షి చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోయాజ్ స్టోర్ నందు టెంపుల్ జ్యువలరీ కలెక్షన్, డైమండ్ కలెక్షన్, విక్టోరియా కలెక్షన్, సిల్వర్ కలెక్షన్ కస్టమర్లకు సరసమైన ధరలకు అందుబాటులో ఉన్నాయని ఈ స్టోర్ ప్రారంభోత్సవానికి రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. గోయాజ్ స్టోర్ మేనేజర్ మాట్లాడుతూ సౌత్ ఇండియాలో 8వ బ్రాంచిగా తిరుపతిలో ప్రారంభించామని, ప్రారంభోత్సవం ఆఫర్ సందర్భంగా ఈనెల 16 వరకు రూ.25 వేలు, రూ. 50 వేలు, లక్ష రూపాయల కొనుగులపై కొన్ని ఆఫర్లు ఉన్నాయన్నారు. మా స్టోర్ నందు రెండు వేల రూపా యల నుండి లక్ష రూపా యల వరకు అందమైన సిల్వర్ కలెక్షన్ జ్యువెలర్స్ కలదు అన్నారు.

## ఈనెల 10న బహిరంగ వేలం పాటలు

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడ గ్రామంలో వేంచేసి ఉన్న ప్రసిద్ధి చెందిన శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానంకు సంబంధించి 2025- 26 ఆర్థిక సంవత్సరమునకు తలనీలాలు సేకరించుకొను హక్కు, కొబ్బరిచిప్పలు సేకరించుకొను హక్కు,వస్త్రములు సేకరించుకొను హక్కు, పాదరక్షలు భద్రపరుచు హక్కు, చాపలు, పీటలు, జంకాణా, అద్దెకి ఇచ్చుకొనుటకు గల ఐటమ్ కు లీజు హక్కులు ఇచ్చుటకు తేదీ :10-2-25 ఉదయం 10 గంటల 15 నిమిషాలకు ఇ- ఆక్షన్ / బహిరంగ వేలం పాటలు నిర్వహించ బడును. అలాగే ప్రసాదం ఫల సరుకులు, అన్న ప్రసాదము ఫలసరుకులు, పడి తరము ఫల సరుకులు, పుష్పం, కూరగాయలు, ప్రింటింగ్ చేయుట, కరెంటు సామాన్లు, ప్లంబింగ్ సామాన్లు,పారిశుద్ధ్య సామాగ్రి, పూజా, అభిషేక సామాగ్రి, పాలు, పెరుగు, వంట చెరుకు, శేష వస్త్రములు స్టేషనరీ ఐటెంలు సరఫరా చేయుటకు తేదీ 11- 2- 2005 మధ్యాహ్నం 12 గంటలకు ఇ-టెండర్, ఏపీ టూరిజం అతిథిగృహం జొన్నవాడ గ్రామం నందు దేవాదాయ శాఖ అధికారులు సమక్షమున దేవస్థానం కార్యనిర్వహణాధిచే నిర్వహించబడునని దేవస్థానం వారు ఓ ప్రకటనలో తెలియజేశారు.

## ఆర్ అండ్ బి అధికారులతో ఎంపీ వేమిరెడ్డి సమీక్ష



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో రహదారుల స్థితిగతులపై నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి ఆర్ అండ్ బి అధికారులతో సమీక్ష నిర్వహించారు. శనివారం సాయంత్రం ఆయన నివాసంలో ఆర్ అండ్ బి ఎస్‌సి, కావలి, నెల్లూరు ఈఈలతో భేటీ అయిన ఆయన.. జిల్లాలో రహదారుల పరిస్థితిపై ఆరా తీశారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో చేపట్టిన రహదారుల స్థితిగతులను తెలుసుకున్నారు. వివిధ అంశాలను అధికారులు.. ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## వైభవంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల గ్రామ ఉత్సవం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో భీష్మ ఏకాదశి సందర్భంగా శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి గ్రామోత్సవాన్ని కనుల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపరిటెండెంట్ అండ్ సి.ఎస్.ఓ నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్. ఆలయ అధికారులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో తిరుమంగళం శ్రీ గణేష్ స్వామి



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్ :** తమిళనాడు రాష్ట్రం తిరుమంగళం చిదంబరేశ్వర ఆలయం ఆదినా శ్రీ గణేష్ స్వామి తల్లి జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనార్థం విచ్చేశారు. గణేష్ స్వామిని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్ల శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి బాలకృష్ణయ్య, అంబిలి స్వామి, జీవ స్వామి శిష్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని దాసరిపల్లి పంచాయతీ వడ్లమూడిపల్లి గ్రామంలో శనివారం నూతనంగా నిర్మించిన శ్రీకోదండ రామస్వామి ఆలయంలో శ్రీసీతాలక్ష్మణ హనుమత్ సమేత శ్రీఅభయరామస్వామి విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. యంత్ర, విగ్రహ, ధ్వజ, శిఖర, ప్రాణ ప్రతిష్టలు, బలిప్రదానముల పూర్ణాహుతి, కుంభాభిషేకము, సర్వదర్శనం తదితర పూజా కార్యక్రమాలు చేపట్టి వేదపండితులు విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాన్ని నిర్వహించారు. అనంతరం స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించి వేదికపై వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ శాస్త్రోక్తంగా కల్యాణతతును నిర్వహించారు. గ్రామంతోపాటు పరిసర గ్రామాల ప్రజలు విగ్రహ ప్రతిష్ట కల్యాణోత్సవ వేడుకలను కనులారా తిలకించి పునీతులయ్యారు. ఈ సందర్భంగా స్వామివార్లను ప్రత్యేక వాహనంలో ప్రతిష్టించి గ్రామ పురవీధుల్లో గ్రామోత్సవం చేపట్టారు. భక్తులు వాహనం వెంట వారుకడవతో నీరుపోసి కాయాకర్పూరం అందజేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. నిర్వాహకులు భక్తుల సౌకర్యార్థం అల్పాహారం, అన్నప్రసాదాలతోపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# ఆత్మకూరులో స్పెషల్ ఫోర్స్‌తో రోడ్ మార్చ్

## మంత్రుల కార్యక్రమానికి ప్రత్యేక నిఘా



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో ఆదివారం ఐదుగురు మంత్రులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు ఉండడంతో కార్యక్రమాల ప్రాంతాలలో శనివారం నిఘా కొరకు స్పెషల్ ఫోర్స్‌తో పట్టణంలో రోడ్డు మార్చ్ నిర్వహించారు. ఆత్మకూరు సీఐ గంగాధర్ ఎస్ఐ రాజేష్‌లు ఈ స్పెషల్ ఫోర్స్ పోలీసులతో కలిసి ఈ మార్చ్‌లో పాల్గొన్నారు.. స్పెషల్ పోలీసు ఫోర్స్ ప్రత్యేక ఆయుధాలతో పట్టణంలో నిఘా పర్యవేక్షణ చేయనున్నారు. రేపు జరిగే ఐదుగురు మంత్రుల కార్యక్రమానికి ఎటువంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు సీఐ గంగాధర్ తెలిపారు. ఐదుగురు మంత్రులు, ఒక ఎంపీ, ఇతర విభాగాలకు చెందిన మొత్తం 15మంది ముఖ్యమైన వ్యక్తులు రేపటి కార్యక్రమంలో పాల్గొంటునందున ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పట్టణం పూర్తిగా పోలీసు ఆధీనంలో తీసుకొని ప్రత్యేక నిఘా పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. మంత్రుల కార్యక్రమాలు పూర్తి అయినంతవరకు పట్టణంలో రాకపోకలపై ఆంక్షలు విధించినట్లు వారు తెలిపారు. ఆర్టీసీ డిపో నుండి పట్టణంలోకి ఎటువంటి వాహనాలను అనుమతి లేదని అలాగే చెరువు ప్రాంతం నుండి సోమశిల, చేజర్ల వైపు ఉండి పట్టణంలోకి వచ్చే వాహనాలు టెక్కే ప్రాంతం మీదుగా పట్టణంలోకి వెళ్లాలని తెలిపారు. పట్టణ ప్రజలు రేపటి కార్యక్రమానికి సహకరించవలసిందిగా కోరారు.

# మంత్రి ఆనం ఆధ్వర్యంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు

## హాజరుకానున్న మంత్రులు ఫరూక్, నారాయణ, సవిత, బిసి జనార్దన్‌రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో ఈనెల 9న మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరగనున్నాయని పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలకు ఐదుగురు మంత్రులు, ఎంపీ, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారన్నారు. రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఫరూక్, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత, రాష్ట్ర రహదారులు, భవనాలశాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి 9న ఆత్మకూరుకు విచ్చేయనున్నారని తుమ్మల పేర్కొన్నారు. 9వ తేదీ ఉదయం 9.30 గంటలకు ఆత్మకూరు టిడ్కో గృహ సముదాయంలో శ్రీ సీతా రాములు స్వామివారి ఆలయానికి భూమిపూజ, 10.30గంటలకు పంచాయతీరాజ్ అతిథిగృహ నిర్మాణానికి శంకుస్థాపన, 11గంటలకు ఆర్‌అండ్‌బి అతిథిగృహం ప్రారంభోత్సవం, 11.30 గంటలకు నూతన బీసీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల ప్రారంభోత్సవం కార్యక్రమాల్లో మంత్రులు, ఎంపీ పాల్గొననున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆత్మకూరు బీసీ ఆర్ఎస్ బాలికల పాఠశాలలో పాత్రికేయుల సమావేశం అనంతరం పాఠశాలల విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తారు. కావున ఆత్మకూరు టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీ పట్టణ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని తుమ్మల చంద్రారెడ్డి కోరారు.

## నేడు మంత్రి ఎన్ఎండి ఫరూక్ పర్యటన

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదివారం జిల్లాలో పర్యటించనున్నారు. ఆదివారం ఉదయం 9.30 గంటలకు ఆత్మకూరుకు చేరుకుని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆత్మకూరు టిడ్కో కాలనీలో రాష్ట్రంలోనే తొలిసారిగా ఏర్పాటు చేయనున్న శ్రీ సీతారాముల ఆలయ నిర్మాణానికి మంత్రి ఫరూక్ భూమిపూజ చేయనున్నారు. అనంతరం పంచాయతీరాజ్ అతిథి గృహానికి శంకుస్థాపన, మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ బాలికల గురుకుల పాఠశాల ప్రారంభ కార్యక్రమాల్లో మంత్రులతో కలిసి పాల్గొంటారు. బీసీ గురుకుల పాఠశాలలో పాత్రికేయుల సమావేశంలో పాల్గొని, బాలికలతో కలిసి సహపంక్తి భోజన కార్యక్రమాల్లో మంత్రి ఫరూక్ పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు ఆత్మకూరు నుంచి బయలుదేరి నెల్లూరు నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులతో సమావేశమవుతారు. సాయంత్రం ఐదు గంటలకు కలెక్టరేట్లో అధికారులతో సమావేశం అవుతారు. తదుపరి ఆర్ అండ్ బి అతిథి గృహంలో సాయంత్రం 6.30 గంటలకు మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులతో సమావేశం అవుతారు. రాత్రి 7 గంటలకు నంద్యాలకు బయలుదేరి వెళ్తారు.

## బీజేపీ నాయకుల సంబరాలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపి ఘన విజయం సాధించడంతో శనివారం రాత్రి స్థానిక పంచాయతీ బస్టాండ్ సెంటర్లో బీజేపీ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణ సంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టి నినాదాలు చేశారు. దేశ ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందని, అందుకే ప్రజలు బీజేపీకి పట్టం కడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మోటపోతుల చెన్నయ్య, బీజేపీ నాయకులు ఆవుల రోశయ్యయాదవ్, చల్లా సుబ్బరత్నం, సయ్యద్ షాజహాన్, దుగ్గయ్య, కార్తీక్, మస్తాన్, ఖాజానాయబ్రూల్, మట్ల వెంకటేశ్వర్లు, రాకేష్ శానంపూడి నరసయ్య, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నవోదయ పరీక్ష

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక ఉన్నత పాఠశాలలో శనివారం జవహర్ నవోదయలో 9వ తరగతిలో ప్రవేశానికి సంబంధించి నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఈ పరీక్షకు 312 మంది విద్యార్థులక గాను 124 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరైనట్లు చీఫ్ సూపరిండెంటెంట్ బాలకేశవులు, పరిశీలకులు రాజశేఖర్‌లు తెలిపారు. విద్యార్థులకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

## అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ టి.శ్రీనివాసులు ఆదేశాల మేరకు కావలి ప్రొహిబిషన్ ఇన్స్‌పెక్టర్ ఎస్.శ్రీనివాసులు ఆధ్వర్యంలో బోగోలు మండలం ఏబీ కండ్రిక గ్రామంలో శనివారం వారి సిబ్బందితో సోదాలు నిర్వహించారు. ఈ సోదాలలో గోగుల శ్రీకాంత్ ఇంటిలో 12మద్యం బాటిళ్లు స్వాధీన పరుచుకుని నిందితుడిని అదుపులో తీసుకున్నామని సీఐ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎవరైనా అక్రమ మద్యం అమ్మకాలు సాగిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం అందించిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. కార్యక్రమంలో కావలి ఎక్సైజ్ ప్రొహిబిషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


### ఆహ్లాదకరంగా సాగిన వీఆర్ లా కళాశాల

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నగరంలోని వీఆర్ లా కళాశాల 1989-94 పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం సాయంత్రం నెల్లూరు యష్ పార్క్‌లో అత్యంత ఆహ్లాదకరంగా సాగింది. దాదాపు 35 ఏళ్ల తర్వాత నాటి విద్యార్థులు అనేక వృత్తుల్లో రాణిస్తూ ఒక్కసారి ఆత్మీయంగా కలవడంతో వారిలో భావోద్వేగం పెల్లుబిక్కింది. అనేకమంది న్యాయవాదులుగా, లెక్చరర్స్‌గా స్థిరపడి ఉన్నామని ఒకరికొకరు పరిచయం చేసుకున్నారు. నాటి అనుభూతులను పంచుకున్నారు. అనంతరం 1989-4 వరకు తమకు విద్యాబుద్ధులు నేర్పించిన నాటి గురువులను ఘనంగా సత్కరించారు. అంతకుముందు ఈ బ్యాచ్‌లో మృతి చెందిన 13 మందికి స్మరించుకుని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అయ్యప్ప రెడ్డి, దుర్గాప్రసాద్ ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు బద్దెపూడి రవి తదితరులు పాల్గొన్నారు

# ఆదాల ప్రభాకర్‌రెడ్డిని కలిసిన ఆనం, వైసీపీ నాయకులు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మాజీ ఎంపీ, వైసీపీ నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో వైసీపీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ బలోపేతం రాజకీయ అంశాలపై చర్చించారు. అనంతరం నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా పార్టీ కమిటీలో నూతనంగా నియమితులైన నెల్లూరు రూరల్ నాయకులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులుగా నియమితులైన వారందరినీ ఆనం విజయకుమార్‌రెడ్డి, ఆదాల ప్రభాకర్ రెడ్డిని శాలువాలతో పుష్ప గుచ్చంలతో మర్యాదపూర్వకంగా కలిపించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా భీష్మ ఏకాదశి వేడుకలు





**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం పప్పుల వీధిలోని శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో భీష్మ ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ రమాదేవి వీర వెంకట సత్యనారాయణ స్వామి వారికి సామూహిక వ్రతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 25మంది ఉభయ కర్తలగా వ్యవహరించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ.. గత ఎనిమిదేళ్లగా భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. భక్తులు భారీగా స్వామి వారి దర్శనానికి వచ్చారని, స్వామి కృప అందరికీ అందాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి సుమారు వెయ్యి మందికి పైగా అన్నదాన కార్యక్రమాన్ని చేశారు. ఈ సందర్భంగా సామూహిక వ్రతాలు చేసిన ప్రతి ఒక్కరికి వెండి డాలర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఆలయ కమిటీ సభ్యులతో పాటు జై శ్రీరామ హనుమాన్ భక్త బృందం, స్థానికులు పాల్గొన్నారు.

# వైసీపీ అనుబంధ విభాగాల అధ్యక్షులు నియామకం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** వైసీపీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డి ఆశీస్సులతో నెల్లూరు రూరల్ నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులుగా నియమితులైన వారందరూ చింతారెడ్డిపాళెం ఆనం నివాసం నందు వైసీపీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి, జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆనం విజయకుమార్‌రెడ్డి నూతనంగా నియమితులైన వారందరికీ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఢిల్లీలో బీజేపీ విజయం.. సంబరాలు జరుపుకున్న నాయకులు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలపేటలో విజయోత్సవ సంబరాలలో బీజేపీ నమామిగంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీ ప్రజలు బీజేపీకి పట్టం కట్టడంతో బీజేపీ శ్రేణులు మూలాపేటలో ప్రజలకు మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా మిడతల రమేష్ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ బీజేపీ ఏకంగా దేశం మీదే పోరాటం చేస్తామన్న కాంగ్రెస్‌ను సంపూర్ణంగా తిరస్కరించడం జరిగిందన్నారు. గత మూడు సంవత్సరాలుగా అవినీతి ఊబిలో ఆప్ సర్కార్ కూరుకు పోవడంతో కేజ్రీవాల్ సైతం ఓటమి పాలయ్యారు. ఢిల్లీలో బీజేపీ విజయం పట్ల సంబరాలు నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో పద్మావతి నాగలక్ష్మి సర స్వతి శ్రావ్య నాగేంద్ర సింగ్, త్వరగా నరేష్, వీర రాఘవులు, ఏవి సుబ్బయ్య, రాంబాబు ఉమామహేశ్వరరావు, నారాయణరావు, నరాల సుబ్బారెడ్డి, నీలిశెట్టి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# జాకీర్ హుస్సేన్‌కు ఘన నివాళి : సీపీఎం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ జాకీర్ హుస్సేన్ 138వ జయంతి సందర్భంగా శనివారం నెల్లూరు సిటీ 53వ డివిజన్ వెంకటేశ్వరపురం సెంటర్లో గల డాక్టర్ జాకీర్ హుస్సేన్ విగ్రహానికి పూలమాలలు వేసి సీపీఎం నాయకులు నివాళులు అర్పించారు. కుల మత, ప్రాంతాలకు అతీతంగా స్వాతంత్రం కోసం భారత ప్రజలు ప్రాణ త్యాగాలు చేసి స్వాతంత్రాన్ని సాధించుకుని భారత రాజ్యాంగాన్ని నిర్మించారని, మత విద్వేషాలను రెచ్చగొట్టి, రాజకీయ లబ్ధి పొందేందుకు మతోన్మాద శక్తులు ప్రయత్నిస్తున్నాయని వాటిని భారత ప్రజల ఐక్యంగా తిప్పి కొట్టాలని సీపీఎం నాయ కులు తెలిపారు. డాక్టర్ జాకీర్ హుస్సేన్‌కు నివాళులు అర్పించిన వారిలో సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడారు. సీపీఎం నాయకులు, కార్యకర్తలు వున్నారు.

# ప్రజలకు క్యాన్సర్ పట్ల అవగాహన తప్పనిసరి

## ▶ డీఎం అండ్ హెచ్ఓ వి.సుజాత



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో శనివారం డీఎం అండ్ హెచ్ఓ ప్రాంగణంలో కావలి డివిజన్ మెడికల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్స్, ఏఎన్ఎంలతో రివ్యూ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎం అండ్ హెచ్ఓ వి.సుజాత మాట్లాడుతూ.. లెపర్సీ కేసులు కొన్ని ప్రాంతాలలో కనుపటం వలన ప్రతి ఇంటింటికి సర్వే చేయవలసిందిగా, ప్రజలను క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించి క్యాన్సర్ స్ట్రీనింగ్‌ను అందరూ చేపి చేపించుకునే విధంగా మొదటి దశలోనే క్యాన్సర్‌ను నయం చేయించుకోవచ్చని, ప్రజలందరూ కమ్యూనికేబుల్ డిసీజెస్ పట్ల, టీబీ రోగ నిర్ధారణ పట్ల అవగాహన కల్పించాలని, వారికి దిశ నిర్దేశం చేశారు. అన్ని విభాగాల్లో మొదటి స్థానంలో నిలపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ పి.బ్రీజిత, కావలి ఏరియా వైద్యశాల డాక్టర్ పి.పద్మావతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ గెలుపుపై కొత్తురులో సంబరాలు



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట మండలం కొత్తూరు గ్రామం మండల కార్యాలయం సెంటర్‌లో భారతీయ జనతా పార్టీ నాయకులు ఢిల్లీలో బీజేపీ గెలిచిన సందర్భంగా బాణా సంచా పేల్చి స్వీట్స్ పంచారు. కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో చేవూరు వెంకట్రావు, సిహెచ్. గాంధీ, కేతిరెడ్డి అవినాష్ రెడ్డి, అతిపాటి శరత్, దొంతాల మహేష్, నెల్లూరు శ్రీనివాసులు, నెల్లూరు వెంకటశేషయ్య, లేబూరు సతీష్‌రెడ్డి, చిలకూరు సుదీప్ రెడ్డి, ముసలి శ్రీనివాసులు, నేత్రంబాక శివప్రసాద్, తువ్వర రాంబాబు, మేనాటి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా భక్తకన్నప్ప అభిషేకాలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీ భక్త కన్నప్ప ముక్తి చెందిన రోజు ఈ రోజే మకర మాసం మృగశిర నక్షత్రంలో భక్త కన్నప్ప ఆరు రోజులు పూజ అనంతరం మృగశిర నక్షత్రంలో భక్త కన్నప్ప ముక్తి చెందిన సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ఉన్న శ్రీ భక్త కన్నప్ప స్వామికి పలు రకాల సుగంధ పరిమళ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకించి, శ్రీ భక్తకన్నప్ప స్వామిని శోభమయంగా అలంకరించి విశేష పూజలు దీప దూప నైవేద్యాలను సమర్పించారు.

# నిరాశ్రయులకు అల్పాహారం పంపిణీ



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** పట్టణంలోని శనివారం సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమం లో నిరాశరులైన వృద్ధులకు కృపా సేవా చారిట బుల్ ట్రస్ట్ ఆధర్యంలో అల్పాహార విందును ఏర్పాటు చేశారు. ఈ విందు ఏర్పాటుకు దాత లు షేక్ బాషా,షేక్ బషీర దంపతుల సహాయ సహకారాలతో ఈ అల్పాహార విందును ఏర్పాటు చేసినట్లు ట్రస్ట్ అధ్యక్షుడు కటకం శ్రీనివాసులు తెలిపారు.ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు కటకం శ్రీనివాసులు మాట్లాడుతూ కృపా సేవా చారిటబుల్ ట్రస్ట్వారాసహకారంతో దాతల సహకారంతో పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించామని రానున్న రోజుల్లో నిరుపేదలకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో అత్తి మంజరి గోపాల్, పర్వతాల రమేష్,సాయిరాం చారిటీస్ నిర్వాహరాలు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు తమ ఇళ్లకు సిసి కెమెరాలు అమర్చుకోవాలి

**– శ్రీకాళహస్తి డిఎస్పి కే నరసింహమూర్తి**



**శ్రీకాళహస్తి. మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో సంబంధిత ప్రజలు తమతమ ఇల్లులు. షాపింగ్ లు. వ్యాపారాలు. అపార్ట్మెంట్లు దగ్గర సీసీ కెమెరాలు అమర్చు కోవాలని శ్రీకాళహస్తి డిఎస్పి కే నరసింహమూర్తి. శ్రీకాళహస్తి పట్టణం సర్కిల్ ఇన్స్పెక్టర్ డి గోపి. టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ప్రత్యేక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ వారి వారి పరిధిలో అవగాహన పెంచుకొని సహకరించాలని తెలిపారు. ప్రతి షాపు యజమాని సీసీ కెమెరాలు అమర్చి కోవాలని తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణంలో రాత్రి పదిన్నర గంటల తర్వాత షాపులు మూసివేయాలని కోరారు. శ్రీకాళహస్తి పట్టణంలో త్రిబుల్ రైడింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మద్యం త్రాగి వాహనాలు నడిపితే భారీ జరిమానా విధిస్తామని తెలిపారు. చట్టా వ్యతిరేక కార్యక్రమాలైన గంజాయి. మట్కా. జూదం. ఆన్లైన్ బెట్టింగ్ లు వంటి చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలకు యువతీ యువకులు దూరంగా ఉండాలని కోరారు. నాలుగు మాడవీ ధులలో ఆక్రమణదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారంతాటి వారే తీసివేయాలని కోరారు.

# మోడల్ స్కూల్ రీస్ట్రక్చర్‌కు అనుమతి



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** తిరుపతి అర్బన్ మండలంలో మోడల్స్ స్కూల్స్ రీస్ట్రక్చర్ చేయడానికి అనుమతి రావడం ఆనందంగా ఉందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ (మంగళం ట్రెండ్స్) ప్రధానోపాధ్యాయుడు సి.కేశవులునాయుడు హర్షం వ్యక్తంచేశారు. శనివారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. అర్బన్ మండలంలో మోడల్ స్కూల్స్ రీస్ట్రక్చర్ చేయడానికి అనుమతి కోసం తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జిల్లా ఉప విద్యాశాఖ అధికారి కె.బాలాజీ, మండలంలోని 8 సిఆర్సిహెచ్ఎంలతో కలిసి సవివరంగా వివరించి ఎమ్మెల్యే ఆమో దం పొందడం జరిగింద న్నారు. అడిగిన వెంటనే తమ విన్నపాన్ని అర్థం చేసుకుని సానుకూ లంగా స్పందించినందుకు హెచ్ఎం లందరి తరఫున ఎమ్మెల్యేకి హృదయపూర్వక ధన్యవా దాలు తెలుపుతున్నట్లు కేశవులు నాయుడు తెలిపారు. కార్యక్రమంలో సిఆర్సిహెచ్ఎంలు వంశి రాజు, జి.మునిశేఖర్, జనార్దన్ రెడ్డి, కృష్ణ కుమార్, ముని శారద పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగానికి అవసరమైన ఇంగ్లీష్,అలాగే కార్పొరేట్ కంపెనీలకు సంబంధించిన నైపుణ్యం (స్కిల్స్) అలాగే కంప్యూటర్ శిక్షణను 45 రోజులపాటు ఉచితంగా అందించి కార్పొరేట్ సంస్థకు పంపుతామని తిరుపతికి చెందిన శాంత స్ఫూర్తి సేవా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు లోకాచారి సురేష్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొనడానికి ఇంటర్మీడియట్ (పాస్ లేదా ఫెయిల్) చదివిన తిరుపతి,పరిసర ప్రాంతాల యువతీ యువకులు అర్హులని,18 నుండి 20 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలన్నారు.శిక్షణ కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి 9వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 1-30 గంటలకు స్థానిక తన పల్లి రోడ్డు లోని తాజ్ హోటల్ నందు హాజరు కావాలన్నారు.రిజిస్ట్రేషన్ కోసం ఆధార్ కార్డ్,పదవ తరగతి మార్క్ లిస్ట్,రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీలు,పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో పాటు వ్యక్తిగత మొబైల్ నెంబర్ సమర్పించాలన్నారు.కావున ఆసక్తి కలిగిన అభ్యర్థులు 9000469989(శాంతస్ఫూర్తి సేవ ఫౌండేషన్) నెంబర్ను సంప్రదించాలని సురేష్ కోరారు.

# ప్రజా సమస్యల ప్రజా వేదికకు నూతన ఒరవడికి ఎమ్మెల్యే భాను శ్రీకారం



**నగరి, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యలు ప్రజా వేదిక ఏర్పాటు చేసి ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకునే నూతన వరవడికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే భాను ప్రకాష్‌కు సిపిఐ తరఫున ఆ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు. నగరి నియోజకవర్గంలో ప్రజలకు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు భూ సమస్యకాన్ని రోడ్డు సమస్యలన్నీ ఇంటి స్థలాల సమస్య తో అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఎమ్మెల్యే భాను ప్రకాష్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక పేరుతో ప్రజా సమస్యలు పైనవినతి పత్రాలను స్వీకరించి సమస్యలు పరిష్కరించే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా నగరి నియోజకవర్గంలో ఉన్న సమస్యల పైన సిపిఐ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేని కలవడం జరిగింది. విజయపురం మండలంలోని కె.వి.పురం గ్రామంలో 85 మందికి జగనన్న పేరు పైన పటాలు ఇవ్వడం జరిగింది .కానీ ఇంతవరకు వాళ్లకు ఇంటి స్థలాలు చూపించలేదని ఎమ్మెల్యే గారు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అదేవిధంగా పాతార్ కార్డులో ఉన్నటువంటి అరుంధతి వాడ లో వారికి ఇంటి జాగాలు ఎంతవరకు ఇవ్వలేదు. కాబట్టి వారికి కూడా ఇంటి స్థలాలు ఇవ్వాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది .నగరిలో పనిచే పనిచేసే శానిటేషన్ కార్మికులకు హౌసింగ్ కాలనీ ఏర్పాటు చేయాలని కోరుతూ నగరి పట్టణంలో ఉన్నటువంటి పేదలందరికీ ఆటో స్కీం కార్మికులందరికీ అర్హులైన వారికి ఇంటి స్థలాలు కేటాయించాలని ఎమ్మెల్యేని కోరడం జరిగింది. అదే విధంగా నగరి కుశస్థలి నది నందు ఇసుక అక్రమంగా విచ్చలవిడిగా ఇసుక తోడేస్తున్నారు. అదేవిధంగా అక్రమ క్వారీల పై అధికారుల పర్యవేక్షణ ఉండే విధంగా చూడాలని కోరారు . డైయింగ్ పరిశ్రమలను అరికట్టాలని స్థానిక ఎమ్మెల్యేకి వినతి పత్రం ఇవ్వడంతోపాటు పలు సమస్యలు వివరించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఆయన సాన్నులను స్పందించి సమస్యలు వీలైనంత తొందరగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య, పట్టణ కార్యదర్శి వేలన్, నాయకులు రాజేంద్ర బాషా ఏఐటియుసి నాయకులు సతీష్ రమేష్ రాజేంద్ర నాగరాజు పాల్గొన్నారు.

# రైతులకు డిజిటల్ గుర్తింపు కార్డులు



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** సెంటర్‌లో యుండు గ్రామ వ్యవసాయ సహాయకులు వారు మా యొక్క రైతులకి రైతు డిజిటల్ గుర్తింపు కార్డు ఇవ్వడం జరుగుతుంది. అని వ్యవసాయ అధికారి అపోజిట్ తెలిపారు. దీనికోసం రైతులు మీ యొక్క ఆధార్ కార్డు మరియు పట్టాదారు పాస్ బుక్, ఆధార్‌కి లింక్ అయిన ఫోన్ నెంబర్ తీసుకొని మీ యొక్క (రైతు సేవా కేంద్రం)లో ఉండే గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా పొం దవచ్చు దీనికి కాల పరిమితి 28 ఫిబ్రవరి 2025 లోపల పొంద గలరు. విశిష్ట గుర్తింపు సంఖ్య ఎందుకు అవసరం?(రైతు డిజిటల్ గుర్తింపు కార్డు) విశిష్ట గుర్తింపు సంఖ్య లేకపోతే మీరు ఈ పథకాలకు అర్హులు కాదు: 1) పంటల బీమా పీఎం కిసాన్ యోజన పంట నష్టప రిహారం అన్నదాత సుఖీభవ వ్యవసాయ యంత్ర పరికరాలపై రాయి తీలు రైతులు వెంటనే ఈ విధంగా నమోదు చేసుకోవాలి: 1. రైతు సేవా కేంద్రం వద్దకు వెళ్లాలి. 2. మీ పేరు, ఊరు, ఆధార్ నంబర్, పట్టాదారు పాస్ బుక్కు వివరాలను అందించాలి. 3. నమోదు ప్రక్రియ పూర్తయ్యాక మీరు విశిష్ట గుర్తింపు సంఖ్య పొందుతారు. ప్రత్యామ్నాయ ఎంపిక: సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వివ రాలు చెప్పండి. ఓటీపీ ద్వారా మీ నమోదు పూర్తి చేసుకోవచ్చు. విశిష్ట గుర్తింపు సంఖ్య ఎలా భద్రంగా ఉంచాలి? ఆ సంఖ్యను ఫో న్లో సురక్షేతంగా భద్రపరచండి లేదా పేప ర్పై రాసి ఉంచండి. గుర్తింపు సంఖ్యను మరిచిపో యినా, కేంద్రానికి వెళ్లి మీ వివరాలతో తిరిగి పొందవచ్చు. ప్రయో జనాలు ఈ సంఖ్య ఉన్న రైతులకు మాత్రమే ఈ సేవలు అందుతాయి: ప్రభుత్వం అందించే పథకాలు పంటల బీమా, పంటనష్ట పరిహారం వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు వ్యవసాయ పరికరాలపై రాయితీలు రైతులందరూ వెంటనే ఫార్మర్ రిజిస్ట్రార్‌లో పేరును నమోదు చేసుకోవాలి. లేనిపక్షంలో ప్రభు త్వం అందించే పథకాల ప్రయోజ నాలు పొందే అవకాశాలు కోల్పో తారు. ఈ విషయాలను ఇతర రైతులకు కూడా తెలియజేయండి, వారికి సహాయం చేయండి. దయవుంచి ఈ సమాచారాన్ని మన రైతులందరికీ చేరవేసేటట్లు గ్రామంలో ఉన్న యువతలు విద్యావేత్తలు వ్యవసాయ విధేయులు, రైతులకు తెలియజేయండని వ్యవసాయ అధికారి అపోజి తెలిపారు.




# మాజీ సర్పంచ్ వెంకటయ్యకు న్యాయం చేయాలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజకవర్గం కేవీబీపురం మండలం మఠం పంచాయతీ మాజీ దళిత సర్పంచి కలపాటి వెంకట య్యకు న్యాయం చేయకుంటే ఈ నెల 17న మఠంను ముట్టడిస్తామని శ్రీకాళహస్తి దళిత సంఘాలు నాయకులు హెచ్చరించారు. వెంకట య్య దంపతులపై దాడి చేసిన పెత్తందారులపై వెంటనే అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో శనివారం దళిత సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చిన్నం కాళయ్య మాట్లాడుతూ మఠం ఘటన అంటరానితనానికీ, కుల వివక్షతకు నిలువెత్తు నిదర్శన మన్నారు. వెంకటయ్యకు ప్రభుత్వం భూమిపై సర్వ హక్కులూ కల్పిం చినా కూడా అగ్రకులానికి చెందిన గల్లా సురేంద్ర కుటుంబం దాడి చేయడం వెనక రెవెన్యూ, పోలీసు వ్యవస్థల వైఫల్యం ఉందని విమ ర్శించారు. వెంకటయ్యపై దాడి జరిగి నాలుగు రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు కేసు ఎందుకు నమోదు కాలేదని ప్రశ్నించారు. వెంకటయ్యపై దాడి చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి, వారం రోజుల్లోగా భూమి అప్పజెప్పకుంటే ఈనెల 17న మఠం గ్రామాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కేవీపీఎస్ జిల్లా నాయ కులు అంగేరి పుల్లయ్య, దాసరి జనార్ధన్, జైభీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్, యానాది సంఘం రాష్ట్ర అధ్యక్షులు చందమామల కోటయ్య, కాంగ్రెస్ నాయకులు కూలి రవి, నాయకులు గంధం మణి, పెనగడం గురవయ్య, చారులత, రాధమ్మ, రంగయ్య, బాదితులు వెంకటయ్య, పెంచలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గుండెనొప్పి బాధితులకు కొండంత భరోసా

**- జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి నగరి జ్యోతి నాయుడు**



**నగరి, మేజర్‌న్యూస్:** ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వము మద్దతుగా నిలిచి అఖండ విజయంతో గెలిపించినటువంటి ప్రజలకు మరిన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అప్పటికప్పుడు ఆచ రణలు చేస్తూ ప్రజలకు ఆరోగ్య రీత్యా గుండె నొప్పి బాధితులకు కూడా కొండంత భరోసాగా రూ.45 వేలు విలువ పైగా ఉన్నటువంటి " టనెక్ట్ ప్లస్" ఇంజక్షన్ను గుండె నొప్పి వచ్చిన వారికి వెంటనే పరిసర ప్రాంత ఏరియా హాస్పిటల్ నందు ప్రథమ చికిత్సకు ప్రమాదా బారి నుండి నుండి కా పాడుటకు ఈ యొక్క ప్రత్యేకమైన ఇంజక్షన్లను రాష్ట్ర ప్రభుత్వం నారా చంద్రబాబునాయుడు గుండెనొప్పి బాధితులకు అందుబాటులో తీసుకొచ్చారు. ఎమ్మెల్యే నగిరి ఏరియా హాస్పిటల్ నందు ప్రత్యేక తనిఖీ నిమిత్తం ఏరియా హాస్పిటల్ నందు ఉన్న ఉన్నత వైద్యాధికారులందరికీ సిరప్‌లు, ఇంజక్షన్ అందుబాటులో ఉండాలని సూచించారు అత్యవసర పరిస్థితుల్లో డాక్ట ర్లు అందుబాటులో ఉండి సరైన చికిత్స రోగులకు అందించాలని, ఎలాంటి అలసత్వం ఉండకూడదని వారికి సూచించారు.

## నేడు పీఆర్టీయూ ఆవిర్భావదినోత్సం

**యాదమరి, మేజర్‌న్యూస్:** యాదమరిలో ఆదివారం పీఆర్టీయూ ఆవి ర్భావ దినోత్సం మండల అధ్యక్ష ప్రదాన కార్యదర్శుల శివప్రసాద్, మోహన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కనకాచారి తెలిపారు. ఈకార్యక్రమానికి జిల్లా, రాష్ట్ర నాయకులు, మహిళ నాయకులు వస్తున్నారు అని ఆయన తెలిపారు. అధిక సంఖ్యలో పీఆర్టీయూ కార్యకర్తలు విచ్చేసి కార్యక్రమంను విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సురేష్ రెడ్డి, ఆనందపిళ్లై పాల్గొన్నారు.

# దేశ రాజధాని 'ఢిల్లీ పరిపాలన' పగ్గాలు కమలవశం



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** భారతదేశంలో ఎన్నిక ఏ రాష్ట్రంలో జరిగిన విజయం మాత్రం బీజేపీని వరిస్తుందని బీజేపీ బుచ్చిరెడ్డిపాళెం రూరల్ మండల అధ్యక్షుడు సిద్దన మనోహర్ రెడ్డి అన్నారు. 48శాతం ఓట్లతో 48 ఎమ్మెల్యే సీట్లును బీజేపీకి అందించిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. దేశ ప్రజలు మోడీ రూపంలో ఒక బలమైన నాయకత్వాన్ని, సమగ్ర అభివృద్ధిని ఆకాంక్షిస్తున్నారు. అనడానికి ఢిల్లీ ఎన్నికలు నిదర్శనం. అవినీతి పునాదులు పై నిర్మిత మైన ఆప్ పార్టీనీ ఢిల్లీ ప్రజలు అర్థం చేసుకున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. అవినీతి, బంధు ప్రీతి, తీవ్రవాద భావజాలం కల్గిన ఆప్ పార్టీకి ఢిల్లీ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఈ దేశంలో మునిగి పోయే నావ,కాంగ్రెస్ పార్టీ తో దేశంలో ఏ పార్టీ పొత్తు పెట్టు కున్న ఓడిపోవటం కాయం. ఖలిస్తాన్ ఉగ్రవాదులు నుంచి ఫండ్స్ తీసుకొని ఆప్ పార్టీనీ దేశంలో బల పరచాలి అన్ని కేజ్రీవాల్ భావించాడని దేశ ప్రజలు ముఖ్యంగా ఢిల్లీ ప్రజలు అర్థం చేసుకున్నందుకు మరొకసారి ధన్యవాదాలు తెలిపారు. కోవూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈవీఎంలను మేనేజ్ చేసి గెలిచిన వారంతా మాట్లాడటం ఏమిటని అనటం ఎంతవరకు సబబు అని, ఇకనైనా వైసీపీ నాయకులు ఇలాంటి చౌకబారు మాటలు మాట్లడటం మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు గండి రఘురామయ్య, పెజ్జాయి కృష్ణారెడ్డి, ఆలూరు నాగవేణి, గంజం పెంచల ప్రసాద్, మాచవరం శ్రీనివాసులు, వన్నెపంట బాల రాఘవరెడ్డి, కొప్పోలు మస్తానయ్య, చీమల వెంకట రమణయ్య, నీలం వెంకటేశ్వర్లు, షేక్ ఖాసిం, అల్లం మస్తానయ్య, గుంజి మల్లిఖార్జున, కోనేరు శ్రీనివాసులు, బత్తలపల్లి వెంకటరమణారెడ్డి, భూమిరెడ్డి రవిచంద్రారెడ్డి, పర్వతరెడ్డి జనార్ధన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష తులసి పూజ, అమ్మవారికి కుంకుమార్చన





**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం నరసింహ కొండపై వేంచేసియున్న వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నందు శనివారం భీష్మ ఏకాదశి సందర్భంగా స్వామి వారికి స్నపన తిరుమంజనం, గీతా పారాయణం, వేద పారాయణం, సూర్య నమస్కారంలు, లక్ష తులసి పూజ, అమ్మవారికి కుంకుమార్చన, పూర్ణాహుతి, కల్యాణం, గిరిప్రదక్షిణ మహోత్సవం కార్యక్రమాలు ప్రధాన అర్చకులు భాస్కరా చార్యులు వైదిక పర్యవేక్షణలో, కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి ఆధ్వర్యంలో వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామి వారికి అమ్మ వారికి ప్రత్యేక పూలంగి సేవ చేశారు. లక్ష తులసి పూజ ఉభయ కర్తలుగా మావులూరు ఈశ్వరమ్మ గారి ధర్మనిధికి గాను కలివెలపాలెం గ్రామస్థులు చెన్నారెడ్డి సునీత, గిరి ప్రదక్షిణ ఉత్సవం నకు ఉభయ కర్తలుగా చెన్నై వాసులు జక్కా వెంకటేష్‌రెడ్డి వ్యవహరించగా కార్యక్రమంలో అర్చకులు కృష్ణమాచార్యులు, మురళీధరా చార్యులు, అప్పళచార్యులు, రాఘవాచార్యులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు. శనివారం, భీష్మ ఏకాదశి కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదంలు స్వీకరించారు.

# సాగు, తాగునీటి కష్టాలు తీర్చాలని ఆందోళన




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో సాగు, తాగునీటి కష్టాలు తీర్చాలని సీపీఎం రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం మండలంలోని లింగం నేనిపల్లి గ్రామంలో వ్యవసాయ కూలీలు, రైతులు నినాదాలతో కూడిన ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య, కోడె రమణయ్యలు మాట్లాడు తూ.. నియోజకవర్గానికి వరప్రసాదాలైన పెద్దిరెడ్డిపల్లి, సీతారాంసాగర్ జలాశయాలను పూర్తి చేసి శాశ్విత కరువు నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా ఈ ప్రాంత ప్రజల తలరాతలు మారడంలేదన్నారు. సిరులు పండే భూములున్నా సాగునీరు లేక బీళు ్లగా ఉన్నాయన్నారు. దీంతో ప్రజలు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన దుస్థితి నెలకొందన్నారు. 8 టీఎంసీల సామర్థ్యం గల సీతారాంసాగర్కు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రూ.850 కోట్లు నిధులు మంజూరు చేసినా పనులు ప్రారంభించినా దాఖల్లాలేవన్నారు. వెలు గొండలో అంతర్భాగమైన పెద్దిరెడ్డిపల్లి రిజర్వా యర్ పనులు ఏళ్ల తరబడి కొనసాగుతు న్నాయన్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికా రులు స్పందించి ఆయా ప్రాజెక్టులను పూర్తి చేసి మెట్టప్రాంతంలో సాగు, తాగునీటి కష్టాలు తీర్చి వలసలు నివారించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బండగానిపల్లి ఎంపీటీసీ విజయమ్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాళెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9963827227

# మానవ హక్కుల పరిరక్షణే నా ధ్యేయం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని ములాపేట, బట్వాడి పాలెం సెంటర్ ఏఎఫ్ఆర్ కన్వెక్షన్‌లో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ చీఫ్ జనరల్ సెక్రటరీగా షేక్ ఇంతియాజ్ పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శనివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. తాను చేసిన సోషల్ సర్వీస్‌కు గాను పాండిచ్చేరిలో స్పీకర్ సెల్వం, ఎంపీ, ఎమ్మెల్యే, ఎస్పీ ఆధ్వర్యంలో 'డాక్టరేట్'ను ఇచ్చి నా బాధ్యతను మరింత పెంచారు అని తెలియజేశారు. తనను ఆంధ్రప్రదేశ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ చీఫ్ జనరల్ సెక్రెటరీగా నియమించడం కూడా నాకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇది నాలోని బాధ్యతను ఇంకా పెంచిందని ప్రజలకు మరింత చేరువ అయ్యేలా చేసిందని తెలిపారు. మానవ హక్కులు అంటే పేద–గొప్ప, కులం–మతం, తెలుపు–నలుపు, స్త్రీ పురుష భేదాలు అన్నటువంటి తేడా లేకుండా అందరికీ సమానంగా ఉండే హక్కు ఉందన్నారు. మానవ హక్కులకు ఎటువంటి భంగం కలిగిన మీ వెంట నేనుంటాను అని ఏపీలో అంతటా కూడా ఎక్కడ ఎప్పుడు ఏ సమయంలో అయినా అవసరం వచ్చినప్పుడు తాను అందుబాటులో ఉంటానని తెలియజేశారు.

## జాకీర్ హుస్సేన్‌కు ఘన నివాళులు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని బండగానిపల్లి పంచాయతీ బిజ్జం పల్లిలో శనివారం మండల ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ జాకీర్ హుస్సేన్ 138వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఆవాజ్ కమిటీ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూ ల్ మాట్లాడుతూ.. దేశం కోసం జాకీర్ హుస్సేన్ జీవితాన్ని పణంగా పెట్టా రన్నారు. గాంధీజీని స్ఫూర్తిగా తీసుకొని స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొ న్నారన్నారు. ఎన్నో ఉన్నత పదువులు అనుభవించిన ఆయన అడుగు జాడల్లో ప్రతిఒక్కరు నడవాలన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ సభ్యులు బాలకృష్ణ, అబ్దుల్‌జాక్, ఖజావలి, మహిళలు పాల్గొన్నారు.